
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 15 మార్చి 2025 | పేజీలు 8





8 లో...

## వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి రథోత్సవం

## పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో హోలీ సంబరాలు



8 లో...

## అభివృద్ధిలో అగ్రగామిగా నిలుద్దాం

### ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత
### ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు




పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా దర్బార్‌లో బాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అపారా అనుభవం విజన్ కలిగిన చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ దిశగా పని మిగతా 3లో

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

### ప్రకాశం భవనంలో ప్రపంచ మేధావి విగ్రహం ఏర్పాటు అభినందనీయం
### కాంస్య విగ్రహావిష్కరణలో మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, బిఎన్, మాణిక్యరావు, దళిత నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మానవతావాది, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు ప్రకాశం భవనం ఆవరణలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం మంత్రి స్వామి, ఒంగోలు, ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బిఎన్ విజయకుమార్, మేయర్ గంగాడ సుజాతలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ మానవతావాది ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కలెక్టరేట్‌లో ఆవిష్కరించడం ఎంతో సంతోషదాయకమన్నారు. సొంతంగా, స్వచ్ఛంగా నిబద్ధతతో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత సంఘం జిల్లా కమిటీ ఏర్పాటుచేయడం అభినందనీయం అని, వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగం ప్రకారం మన హక్కులకు స్ఫూర్తి కలిగించేలా కలెక్టరేట్‌లో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఒంగోలు కలెక్టరేట్‌లో మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషం, విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘాలకు అభినందనీయమన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు రావాలన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో అంబేద్కర్ ఎంతో కృషి చేసారని, వారి స్ఫూర్తితో నేడు రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మిగతా 3లో











## అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలి

### గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందేలా చూడాలి
### ఒంగోలు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనేక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు మండల పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలన్నారు. అంతే కాకుండా ప్రజల సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు గ్రామాల్లో ప్రజలకు అందేలా చూడాలని ఆదేశించారు. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా నిత్యం యంత్రాంగం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కందులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: కందులు కొనుగోలు కేంద్రాలను రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాదిరి పాలెం సొసైటీ ద్వారా పొదిలి వాసవి కాంప్లెక్స్‌లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నాణ్యమైన కందులకు మంచి ధర ఉంటుంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడి శ్రీనివాసరావు, దర్శి ఏడిఏ బాలాజీ నాయక్, వ్యవసాయాధికారి జైనులబ్దీన్, నాయకులు రైతులు పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, జిల్లా టీఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి పప్పు గౌస్ కొండయ్య పాలెం సర్పంచ్ సన్న బోయిన మాధవి సుబ్బారావు ఉప్పలపాడు మాజీ సర్పంచ్ ఉలవ గోపి మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముళ్ళ ఖుద్దూస్, జిల్లా కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పొల్లా నరసింహారావు, అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యార్థుల అభ్యున్నతికి గ్రేస్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం అభినందనీయమని వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వేల్పుల రవి ప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలేమ్ రాజు సహకారంతో పరీక్షా మెటీరియల్స్ అందజేశారు.ఈ సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు, జామెంట్రీ బాక్స్ వంటి వస్తువులను వారికి అందించారు.గ్రేస్ ఫౌండేషన్ అందిస్తున్న ప్రోత్సాహకాలను అందుకుని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు పచ్చి గళ్ళ అనిల్,ఆరమళ్ళ దేవా, రాయల్ వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం




నిజాంపట్నం, మేయర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా గ్రామీణ ప్రాంతంలో పీఎం వై గ్రామీణ్ పథకంలో మంజూరైన ఇంకా పూర్తి కకుండా వివిధ దశలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు తమ ఇంటిని పూర్తి చేసుకొనుటకు అదనపు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని ఎంపీడీవో నారాయణ తెలియజేశారు. సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం లో అధికారులు, కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ గృహ నిర్మాణ పథకమునకు ప్రభుత్వం నుండి 1 లక్ష 80 వేలు యూనిట్ కాస్ట్ కు అదనంగా 10-12-24 సంవత్సరం నుండి అసంపూర్తిగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ గృహ నిర్మాణా లకు 50 వేల రూపాయలు ఎస్ టి లకు 75 రూపా యలు అదనంగా ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి మంజూరయ్యాయని కావున ఎస్సీ ఎస్టీ బీసీ గృహ నిర్మాణ లబ్ధిదారులు ఈ సహాయాన్ని అందుకోవాలంటే మీ గృహాలను వెంటనే నిర్మించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లక్ష్మీనరాయణ, కార్యదర్శులు ఉన్నారు.

## యువత మేలుకో భవితను మలుచుకో డ్రగ్స్‌ను వదులుకో



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్ : బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ప్రొహిబిషన్ - ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె విజయ, బాపట్ల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ బి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నాటు సారా నిర్మూలనకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతా మేలుకో భవితను మలుచుకో డ్రగ్స్ ను వదులుకో డ్రగ్స్, సారా రైతు సమాజం సంక్షేమానికి సంకేతం అని గ్రామస్తులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బాపట్ల ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సీఐ పాలపర్తి గీతిక గ్రామస్తులకు అక్రమ మద్యం సేవించడం, మాదకద్రవ్యాలను ఉపయోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు, ఐడి మద్యం తయారీ, రవాణా, అమ్మకం, వినియోగంపై తీసుకొనే క్రిమినల్ చర్యల గురించి వివరించారు. గ్రామంలో ఐడి మద్యం నిర్మూలనలో పాల్గొనమని కోరారు. బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయం సిబ్బంది, స్టువర్టుపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం ఆళ్ళమూడి గ్రామానికి చెందిన పులి జగదీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు,మరియు భట్టిప్రోలు గ్రామానికి చెందిన సిరందాసు హేమమాలిని, చింతమోటు గ్రామానికి చెందిన ఉయ్యూరు అక్షయ,పెదపులివర్రు గ్రామానికి చెందిన మల్లిపెద్ది నాగవర్ధిని, సూరేపల్లి గ్రామానికి చెందిన వేపూరి శైలజలు పలు ప్రైవేట్ వైద్యశాలల్లో అనారోగ్యంతో చికిత్స చేసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లు లను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం ఆర్ యఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో పులి జగదీష్ కు రూ 1,54,568 లు,సిరాందాసు హేమామాలిని కి రూ 50,524లు,ఉయ్యూరు అక్షయకు రూ 49,983 లు,మల్లిపెద్ది నాగవర్ధిని కి రూ 32,324 లు,వేపూరి శైలజ కు రూ 23,920 లు,మొత్తం రూ 3,11,319లు మంజూర య్యాయి.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు శుక్రవారం అందించారు.

# 100% పన్నులు వసూలు లక్ష్యంగా పనిచేయాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం గుంటూరు రీజియన్ పుర పరిపాలన శాఖ ప్రాంతీయ సంచాలకులు యస్.హరి కృష్ణ, మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి తో కలిసి కమిషనర్ ఛాంబర్ నందు ఆస్థి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి కుళాయి చార్జీల వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశము నందు పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ డి హరి కృష్ణ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇప్పటివరకు వసూళ్లు చేసిన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంకను వసూళ్లు కావలసిన బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించాలాన్నారు.పన్నుల వసూళ్ళలో అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలకు వెనుకాడేది లేదన్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి ముగిసేలోపు 100% పన్నులు వసూలు చేయాలన్నారు. రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పన్నుల వసూళ్ల సిబ్బందితో సమన్వయం చేసుకొని రోజువారి సమీక్ష నిర్వహించి బకాయి దారులు నుండి పన్నులను చెల్లించే విధంగా కృషి చేయాలి అన్నారు. బాపట్ల పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ సమావేశమైనందు రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు డి.శివరామకృష్ణ, షేక్ ఇమామ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సారారహిత రాష్ట్రమే నవోదయం 2.0 ప్రధాన లక్ష్యం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారా తయారీలో అపరిశుభ్రంగా అశాస్త్రీయ పద్ధతిలో తయారు చేయడం వల్ల నాటు సారా నందు ఎక్కువ మోతాదులో విషపూరిత రసాయనాలు ఉండి త్రాగేవారి ఆరోగ్యం క్రమంగా క్షిణించి వారితో పాటు వారి కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా దెబ్బతింటాయని ఎక్సేంజ్ ప్రొవిషన్ అసిస్టెంట్ సూపర్నెంట్ బి .వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మండలంలోని దిండి పంచాయితీ ఏమినేనివారిపాలెంలో నాటు సారా తయారీ అది తాగితే వచ్చే ప్రమాదాలపై గ్రామప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాటు సారా అమ్మటం, తయారు చేయటం, రవాణా చేయటం, చట్టరీత్యా నేరం అన్నారు. ఈ నేరంచేసేవారికి 8 సంవత్సరల జైలు శిక్షతోపాటు 5 లక్షల జరినామా విధించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవోదయ 2.0 కార్యక్రమానికి మనమంతా చేయి చేయి కలిపి మన రాష్ట్రాన్ని సారాయి రహిత గ్రామాలుగా మార్చుకుందామని అందరి చేత వాగ్దానం చేయించి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సైలు ఎస్. రామారావు, పి. రాజేంద్రప్రసాద్, స్థానిక నగరం ప్రొఫెషన్ మరియు ఎక్సేంజ్ సీఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్, మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద స్వర్ణాంధ్రపై సమావేశం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా ప్రతి మూడవ శనివారం ప్రతి గ్రామ పంచాయితీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీకి నోడల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. నోడల్ అధికారులందరూ మీ గ్రామ పంచా యితీలలో ఈ మార్చి నెల ఈవెంట్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రమోట్ రీయూజిబుల్కు సంబంధించి మీ ప్రజాప్రతినిధులందరికీ తెలియజేయాలని స్వచ్ఛంద స్వర్ణాంధ్ర యాప్ డౌన్లోడ్ చేసుకుని మహిళలు, విద్యార్థులు , ప్రజల భాగస్వామ్యంతో గ్రామపంచాయతీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈవెంట్ కు ప్రాధాన్యత కార్యక్రమం చేపట్టి ర్యాలీలు నిర్వహించి మానవహారం ప్రతిజ్ఞ చేయించి గృహత్సుల నుండి తడి పొడి చెత్త విడివిడిగా తీసుకుని డంపింగ్ షెడ్ వద్దకు తరలించి ప్రాసేసింగ్ చేయాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 14 వ వార్డులో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, బాపట్ల ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాధురి ముఖ్యఅతిథిగా కె ఆర్ కె నాయుడు, చల్లా శ్రీనివాసరావు, కొక్కిరాల రాజేంద్ర, కంచర్లపల్లి కిషోర్ నేతృత్వంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఊసా మాధవి, షేక్ కరీముల్లా,గంటా నాగమల్లేశ్వరరావు, బడే అంకమ్మరావు, బెజ్జం బాబురావు, సాయి తేజ, గార్నిపూడి క్రీస్తు బాబు, జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, నియోజకవర్గ పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శాంతికల్యాణం



అద్దంకి, మేజర్‌న్యూస్: కొండపై కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద శుక్రవారం శాంతికళ్యాణం కన్నుల పండువగా జరిగింది. అర్చకులు భాగవతుల కుటుంబీకుల నేతృత్వంలో కార్య నిర్వహనాదికారి ఎస్.కోటిరెడ్డి పర్యవేక్షణలో జరిగింది. 27 మంది దంపతులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన మండపం వద్ద జరిగిన కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఆల యం తరపున,దాతల సహకారంతో ఉచిత ప్రసాదాలు,మజ్జిగ మంచినీరు అందించారు.

## అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: మార్చి 14 శుక్రవారం శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ వేడుకలను బాపట్ల పట్టణ సోమేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. గురుస్వామి కటికం సుబ్బారావు మాట్లాడుతూ ఆ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి జన్మదినాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. బాబు నాగేంద్ర, సుబ్బారావు, మల్లెల కోటేశ్వరరావు, మోహనరావు, శంకర్, పరమేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, తదితర గురుస్వాములను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సహక రించిన కోలాటం పద్మ ను సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాధాలు అందించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు కటికం సుబ్బారావు గురుస్వామి.

## నేటి నుంచి పాఠశాలలకు ఒంటి పూట బడులు



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఉన్న పాఠశాలలకు నేటి నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటి పూట బడి ఉ.07:45 నుండి మ.12:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం. రోజురోజుకి ఎండ తీవ్రత పెరుగుదల ఉష్ణోగ్రతలు నమోదవడంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని తీసుకున్న నిర్ణయం మేరకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సహకరించాలని కోరారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాలుగా కేటాయించిన పాఠశాలలు మాత్రం పరీక్షలు పూర్తయ్యే వరకు మ.01:00 నుండి సా.05:00 వరకు నిర్వహించాలి అని తెలియజేశారు.

## ఓక్లాండ్ స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి మేజర్ న్యూస్: నరసరావుపేటలోని ప్రముఖ ఓక్లాండ్ స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకలలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లక్ష్మీ మేడం గురువు, విద్యావేత్త, ప్రముఖ కవి శ్రీ బండ్ల మాధవరావు, ఓక్లాండ్ స్కూల్ చైర్మన్ కంకణంపాటి హనుమంతరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్కూల్‌చైర్మన్ ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సత్కారించి మేమేంటో అందజేశారు.

## చెంచుగూడెంలలో వైద్య శిబిరాలు

### - డాక్టర్ వెంకటేశ్వర నాయక్




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని పాలుట్ల, పాన్నాల బయలు, నెక్కంటి, నారుతడికల, గుట్టలచేను తదితర చెంచుగూడెల్లో శుక్రవారం పాలుట్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లునాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. 250మంది చెంచుగిరిజనులకు పరీక్షలు నిర్వహించారు.జ్వర పీడితులకు రక్త నమూనాలు సేకరించారు. వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. రక్త హీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ మాత్రలు స్థానికులకు ప్రోటీన్ పౌడర్లు పంపిణీ చేశారు. చిన్నారులకు,గర్భిణీలకు వ్యాక్సిన్లు వేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లా డుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాల న్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్యాలను కాపాడుకోవాలని చెప్పారు.ఆరోగ్య విద్యను బోధించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ జానారెడ్డి, ఏఎన్ఎం మాధవిలత, స్టాఫ్ నర్స్ సుజాత, సూపర్వైజర్ చంద్రమోహన్, వైద్య సిబ్బంది కొండయ్య, నల్లగాటి వెంకట్రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ చీరాల పేరాల పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో అపోలో స్పెక్ట్రా వైద్య శాల సహకారంలో శుక్రవారం పాపరాజుతోట సంఘం సామాజిక భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి చక్కటి స్పందన వచ్చింది. ఈ శిబిరంలో ఎముకలు, దంత, సాధారణ వ్యాదులకు సంబంధించి పలు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు అందజేశారు. సంఘం అధ్యక్షులు నాగులకొండ గోపి వెంకట ఆనంద్, కార్యదర్శి రామోజు వెంకట నరసింహా చారి, మానేపల్లి సత్యాన్నారాయణ మూర్తి, డాక్టర్లు వర్మ, రంగనాథ్ రెడ్డి, సుజ్ఞ, హాస్పటల్ ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనరసింహాస్వామి తిరునాళ్ళలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నరవ గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అగ్రగామిగా నిలుద్దాం

**మొదటి పేజీ తరువాయి** చేశానన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు యజ్ఞం చేస్తున్నారన్నారు. అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని వివరించారు. చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక రోల్‌మోడల్‌గా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తానన్నారు.

### జనసేనానికి శుభాకాంక్షలు

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధినేత , డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్, నేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపిఆర్థిక, సామాజిక అభివృద్ధికి జనసేన చిత్తశుద్ధితో పని చేస్తాం దన్నారు. రాష్ట్రాభివృద్ధిలో జనసేన కీలకపాత్ర పోసించిందని తెలియజేశారు.

## బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం





**మొదటి పేజీ తరువాయి** ఉద్యోగులు, సంఘాలు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల ఎంఈవో బత్తుల నాగేంద్రవదన్, పల్నాడు జిల్లా డిఆర్ఓ మురళి, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఎస్.సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఆర్ఐఓ ఏ.సైమన్ విక్టర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు సిహెచ్.కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏపిఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కూచిపూడి శరత్‌బాబు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యకులు, ఈదర విజయ భాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. సునీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు జూపల్లి రాజు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

### ఒంగోలులో పలు కాలనీల్లో పర్యటించిన సిపిఎం ప్రజా చైతన్య యాత్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరవాసుల సొంత ఇంటి కలలను నెరవేర్చడంలో పాలకవర్గాలు ఉదాసీనతను విడనాడాలని సిపిఎం డిమాండ్ చేసింది. పట్టాల పంపిణీ పేరుతో గత ప్రభుత్వం, సర్వేల పేరుతో కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను మోసగిస్తుందని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పొజిషన్ చూపించాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం నాడు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 16వ డివిజన్ పరిధిలోని మల్లేశ్వరపురం, నరసాపురంలో గత ఏడాది ఫిబ్రవరి 23న అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపనగావించిన 'వైయస్సార్ జగనన్న కాలనీ లేఔట్ల'ను సందర్శించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూఎకరా రూ 35 లక్షల చొప్పున 280 ఎకరాలు కొనుగోలు చేసి ఒక్కొక్కరికి సెంటు చొప్పున 20, 840 మందికి పట్టాల పేరుతో పత్రాలు పంపిణీ చేసి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అప్పటి ప్రభుత్వం యోచించింది తప్ప, లబ్ధిదారులకు సొంత ఇంటికలను నెరవేర్చలా రూప కల్పన చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యురాలు కంకణాల రమాదేవి, సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జి. రమేష్, తంబి శ్రీనివాసులు నగర కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, టి. మహేష్, బి.విరావు, కే. శ్రీనివాసులు,సిహెచ్ వినోద్,రాజేశ్వరి, భానుమూర్తి, కృష్ణ చైతన్య, కే.వీరాస్వామి, రావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## నాగరాజుకుంటలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



కొనకనమిట్ట, మేజర్‌న్యూస్: మండలంలోని నాగరాజుకుంటలో కందులు కొనుగోలు కేంద్రాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ఈ కొందరు ఈ కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. క్వింటా కందుల ధర రు. 7500లు ఉంటుందని, రైతు సేవ కేంద్రాలలో కందులు అమ్ముకునే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగ లక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏ డి ఏ బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,మండల మాజీ కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కిలారి బొంతయ్య, వల్లూరు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంగా విద్యార్థులు రాణించాలి

### మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రతివిద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని కష్టపడి చదివి అన్నిరంగాల్లో రాణించాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లమడుగుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతివిద్యార్థి జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో భయాందోళనకు గురికాకుండా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా కష్టపడి చదవాలని అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉత్తమ విద్యను వసతులను అందిస్తున్నారని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపి పదవతరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్, ఉపాధ్యా యులు, నాయకులు యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, డాక్టర్ షేక్ అక్బర్, బి.వెంకటాద్రి, కె.వెంకట కొండయ్య, పి.గురుకృష్ణ, రమణయ్య, షేక్ ఖాజావలి, జి.నాగేశ్వరరావు, చెంచయ్య, రాజేష్, పియంసి ప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లకు చేరుకున్న పదో తరగతి ప్రశ్నాపత్రాలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ ఈనెల 17 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెట్ -1 ప్రశ్న పత్రాలు శుక్రవారం జిల్లా కేంద్రం బాపట్ల నుంచి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా చీరాలలోని పలు పోలీస్ స్టేషన్లకు చేరుకున్నాయి. ఆయా పరీక్ష కేంద్రాల కస్టోడియన్లు, డిపార్ట్ మెంట్ అధికారులు, ఈ ప్రశ్న పత్రాలను స్వాధీనం చేసుకొని వాటిని శీల్ చేసి ఆయా సెంటర్లకు సంబంధించిన సీఎస్, డివోల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో ఆయా తేదిల వారిగా పూర్తిగా భద్రపరిచారని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.ప్రసాదరావు తెలిపారు.

# పవన్‌కు గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. నిబద్ధత విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు డాక్టర్ లక్ష్మి తెలిపారు. జనసేన పార్టీ అధినేత మన ప్రియతమ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఆ పార్టీ ముఖ్య నాయకులకు, ప్రత్యేకంగా దర్శి నియోజకవర్గం లోని జనసైనికులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఆర్థిక సామాజిక అభివృద్ధికి జనసేన చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర కీలకంగా మారిందని, జనసేనకు ప్రకాశవంతమైన భవిష్యత్తు ఉంటుందనడంలో సందేహం లేదన్నారు. సాధించిన విజయాలు స్మరించుకుంటూ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసుకుంటూ ముందుకు సాగాలని జయకేతనం ఎగురవేయాలని డాక్టర్ లక్ష్మి కోరుకుంటున్నానన్నారు.

# ఘనంగా శ్రీకనకదుర్గ అమ్మవారి తిరునాళ్ల



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ గ్రామ సమీపంలో శ్రీ కనక దుర్గ అమ్మ తిరునాళ్ల శుక్రవారం ఘనంగా జరిగింది. నిమ్మకాయలు, కుంకుమ, పసుపు, గాజులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే పూజారి మణిబాబు శర్మ అమ్మవారికి గణపతి పూజ పుణ్యావాచనం మంత్రపుష్పం మండపరదన అభిషేకాలు చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని పొంగలు వండి అమ్మవారికి నైవేద్యంగా పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం అందించారు. దర్శి టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి యువనాయకులు కడియాల లలిత్ సాగర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ గ్రామం అంత తిరునాళ్ల కలసి జరుపుకు ంటారని టీడీపీ నాయకులు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించటం సంతోషకరం అన్నారు. కలసికట్టుగా అందరూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూసి ప్రతి ఎన్నికలో పార్టీ విజయం కోసం కష్టపడి పార్టీని గెలి పించాలన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివ కోటేశ్వరరావు, మోడీ ఆంజ నేయులు, కోటపాటి రామారావు, తౌహిద్, కొమ్మ తోటి సుబ్బయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోలాహలంగా మల్లేశ్వరస్వామి వసంతోత్సవం



ఆభట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి వసంతోత్సవం శుక్రవారం అత్యంత కోలాహలం గా నిర్వహించారు.కోవెల వద్ద ఉంచిన ప్రత్యేక వాహనంలో స్వామివారలను ప్రతిష్టించారు. స్వామివారి వాహనానికి ముందు రంగు నీళ్లు నింపిన పీపాలను టైరు బండ్లపై ఉంచి యువత వసంతోత్సవంలో పాల్గొన్నారు.భట్టిప్రోలు- అద్దేపల్లి పురవీధులలో వసంతం బండ్లపై యువకులు ఉండి వసంతోత్సవాన్ని నిర్వహించారు. పురవీధుల్లోని ప్రజలు వసంతోత్సవాన్ని కనులారా తిలకించారు.ఈ కార్యక్రమాలను దేవాలయ ట్రస్టీలు కొడాలి లక్ష్మీకాంతరావు, రామశాస్త్రి, పానకాలరావు, శంకరరావు లతోపాటు కార్యనిర్వ నాధికారి,అద్దేపల్లి-భట్టిప్రోలు పద్మశాలీయ బహుత్తమ సంఘం సభ్యులు తదితరులు పర్యవేక్షించారు.రాత్రి 7 గంటలకు సహస్ర దివిటీల కార్యక్రమాన్ని నిర్వహించారు.రాత్రి 8 గంటలకు దేవాలయ సమీపంలో 2000 మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని పద్మశాలీయ యువజన సంఘం చేపట్టింది.గం 9.30లకు ధ్వజ అవరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాత్రి 10 గంటలకు పేటేరు వారిచే భక్త చింతామణి(దేవనర్తకి) నాటకం ప్రదర్శించబడింది.

# ప్రసన్నాంజనేయ స్వామి నామస్మరణతో మార్మోగిన శింగరకొండ



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉదయం పది గంటల తరువాత పెరిగిన రద్దీ, తరచూ రవాణాకు అంతరాయం. ప్రత్యేక పూజలు చేసిన చీరాల ఆర్డీవో. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి వార్ల 70వ వార్షిక తిరుణాళ్లకు భక్తులు పోటెత్తారు. వివిధప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి రావటంతో క్యూలైన్లో బారులు తీరారు. ఊహించిన దానికంటే భక్తుల సంఖ్య పెరగడంతో తరచుగా రవాణాకు అంతరాయం కలిగింది. ఆటోలను సామాజికపత్రం వరకే పరిమితం చేయడంతో ఆలయ ప్రాంగణం వద్ద భక్తులు ప్రశాంతంగా కనిపించారు. ప్రత్యేక క్యూలైన్లలో గల భక్తులకు ఆలయ సిబ్బంది మంచినీరు, చంటి పిల్లలకు పాలు అందించారు. అద్దంకి తోపాటు సమీపంలోని వివిధ ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు క్షేత్రం వరకు నడిచాయి. కొండ పైకి మూడు ఉచిత బస్సులు నిరాటంకంగా తిరిగాయి. ప్రసన్నాంజనేయస్వామి ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు, తిరుణాళ్ల ప్రత్యేక అధికారిణి ఆర్ రమణమ్మలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. వివిధ సామాజిక సత్రాల వద్ద భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. వివిధ ప్రభుత్వశాఖలు తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికపుడు పరిస్థితిని అంచనా వేశారు.



**పూజలు చేసిన చీరాల ఆర్డీవో**

ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో తిరుణాళ్ల ప్రత్యేకాధికారి/ చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖరనాయుడు ప్రత్యేక పూజలు చేశారు.ఎప్పటికపుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం, పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించేలా చేయడంలో అధికార యంత్రాంగం సఫలీకృతమైంది. ఆయన వెంట తహసీల్దార్ జీ శ్రీచరణ్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దగ్గుమల్లివారి పాలెం దాసరి మురళి కి రూ.1,01,707/-, రైలు పేట షేక్ మస్తాన్ వలి కి రూ. 74,398/-, ఇమ్మడిశెట్టి వారి పాలెం ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ కి రూ. 56,365/-, చిల్లర గొల్ల పాలెం అవుల వెంకటేశ్వర్లు కి రూ.45,000/-, పట్టణానికి చెందిన అన్నవరం మాధవరావు కి రూ.42,000/-, జి హరి ప్రకాష్ కి రూ.18,000/- మొత్తం కలిపి రూ.3,37,470/- లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహా యనిది అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేం ద్ర వర్మ రాజు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రేయ, తెలుగు దేశం, జనసేన,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లినగరం గ్రామపంచాయతీ తిమ్మారెడ్డి పల్లె గ్రామ సమీపంలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ మందలపాయ తిరుమలనాథ దేవాలయం తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి బండలాగుడు పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో స్థానిక ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దుశ్యాలువాలతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, మండల నాయకులు బోనేని వెంకటేశ్వర్లు, తిరుమల్ రెడ్డి, ఆయా గ్రామ పంచాయతీ నుంచి వచ్చిన నాయకులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీటీఎఫ్ ప్రాంతీయ విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయడానికి కృషి చేయాలని, వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని, 12 నెలల వేతనం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్తానని, రెగ్యులర్ కోసం, 62 సంవత్సరాల వయోపరిమితి పెంపు, 12 నెలల వేతనం మంజూరుకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో 40 మంది ఎంటీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మార్తల బాల్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం.కె.బేగ్, రఘువీర్, నాయకులు అబ్దుల్ మజీద్, రమణారెడ్డి, కేశవరెడ్డి, వెంకటరెడ్డి, ఇస్మాయిల్, రమణ, అంబటి శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక శివ సదనం నందు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ జయకేతనం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. దోర్నాల జనసేన మండల పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మురళి ఆధ్వర్యంలో జనసేన ఆవిర్భా వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన సైనికులకు గూడూరి ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అక్రమంగా చంద్రబాబుని జైలులో వేసినప్పుడు జనసేన అధినేత చంద్రబాబుని జైల్లో పరామర్శించిన వెంటనే కూటమితో కలిసి పనిచేస్తామని, జగన్ గద్దె దింపుతామని ధైర్యంగా ఆనాడు ముందుకొచ్చారని, అదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి డిప్యుటీ సీఎంగా ఉన్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలకు గూడూరి ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన సీనియర్ నాయకులు వేమ దాసయ్య, టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, ఎస్కే మంజూరు, జనసేన నాయకులు గుర్రాల ప్రసాదు, జనసేన, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యసాయిబాబా మందిరంలో పౌర్ణమి పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సత్యసాయి బాబా మందిరంలో పాల్గుణ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిమి శివన్నారాయన ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ ,భజనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 600 మందికి దాతల సహకారంతో నారాయణ సేవ చేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ కిషోర్,గ్రామీణ సేవల జిల్లా కో ఆర్డినేటర్ తుమ్మల శ్రీనివాసరావు, ఒటికొండ విఠల్ రెడ్డి,చంద్రారెడ్డి,కె.కృష్ణారెడ్డి, అచ్యుత వెంకటేశ్వర్లు, పి.సుబ్బారావు ,నిరంజన్, సోమశేఖర్ పాల్గొన్నారు.




## విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం

### వామపక్ష, కార్మిక సంఘాల నాయకుల పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయరాదు ఒంగోలు ఆర్టీసీ డిపో సెంటర్లో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి ముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి పావులు కదుపుతున్నాయని విమర్శించారు. ఏఐఎఫ్‌టియు జిల్లానాయకులు ఎమ్.యస్.సాయి, ఐఫ్‌టియు రాష్ట్ర నాయకులు మోహన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాస్, సిపిఐ నాయకులు ఆర్.వెంకట్రావు, కె.వీరారెడ్డి, ఆర్.రామకృష్ణ, యం.ఎ.సలార్, శ్రీరామ్ శ్రీనివాస్, ఆర్.లక్ష్మి, టి.ప్రభాకర్, సిపిఎం నాయకులు జి.రమేష్, గంతెనపల్లి శ్రీనివాసులు, చీకటి శ్రీనివాసులు, ఏ.ఐ.ఎఫ్.టి.యు లలిత కుమారి, వివిధ ప్రజాసంఘాల, కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.

### టిడిపి ఫ్లెక్సీలు చించివేత



దొనకొండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దొనకొండ గ్రామ సమీపంలో శుక్రవారం కనకదుర్గ అమ్మ వారి తిరునాళ్ల సందర్భంగా తెలుగుదేశం పార్టీ వారు గురువారం రాత్రి ఫెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఉదయం చూసేసరికి ఫ్లెక్సీలు చిరిగిఉన్నాయి.ఫ్లెక్సీలు చించటం దొనకొండలో చర్చనీయాంశంగా మారింది.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎన్డీయే కృషి

### నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే గెలుపు ఉద్యోగులకే అంకితం

### గత వైసీపీ పాలనలోఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం

### ఎపిటిఎఫ్ ప్రాంతీయ విద్యాసదస్సులో శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీసీతారామ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ విద్యా సదస్సులో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ ఎపిటిఎఫ్ నాయకులు మేళా తాళాలతో, పూలమాల శాలువాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉద్యోగులను నట్టేట ముంచారని, ఇచ్చిన హామీలను నెరవేర్చగా పోగా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గత పాలనలో జరిగిన నష్టాలను అధిగమిస్తామని, విద్యారంగాన్ని ముందంజలో నడిపేందుకు కృషి చేస్తామన్నారు. సభ అనంతరం ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన అశోక్ రెడ్డిని ప్రభుత్వ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ ఎపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మార్కాపురం, మేజర్‌న్యూస్: శుక్రవారం మార్కాపురంలోని మార్కెట్ యార్డ్ నందు ఏ.పీ.మార్కెఫెడ్, నా ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల, కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. దళారుల నుంచి రైతులను రక్షించేందుకు కూటమి ప్రభుత్వం కందులు మరియు శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లుగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. కనీస మద్దతు ధర రైతులకు కల్పించేందుకు శనగలతో పాటు కందులు, మినుములు ఈ కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేస్తారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి రైతులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ కందులు రూ.7550లు, శనగలు రూ.5650లకు మార్కుఫెడ్, నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని, కంది, శనగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ డీ.ఎం.హరికృష్ణ, మార్కాపురం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, పి.ఏ.సి.యస్ రమాదేవి, మార్కాపురం మండల రైతుసేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో ఘనంగా హోలీ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులోని ఎస్‌ఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా హెూలీ సంబరాలను కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ వై.సత్యనారాయణరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.రాజేంద్రబాబు, పి.రవితేజ, పి.నీలిమ, ఎస్‌కె నిరోషా, వైస్ ప్రిన్సిపాల్ టి.రాజ శేఖర్‌రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మసీదు వద్ద ఉచిత వైద్యశిబిరం




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 8వ వార్డులో గల అలీమస్జీద్ వద్ద కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం ఉంటున్న నేపథ్యంలో ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉంటే అలాంటి వారికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ ఉమా మహేశ్వరరావు, ఉమ, ఆశా కార్యకర్తలు మరియమ్మ, సుజాత, టీడీపీ నాయకులు జంషీర్ అహ్మద్, 8వ వార్డు అధ్యక్షుడు మస్తాన్ బాబు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటను కలసిన ఒంగోలు నేషనల్ హైవే అధికారులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడలోని మాగుంట కార్యాలయంలో శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఒంగోలు నేషనల్ హైవే పిడి విద్యా సాగర్, ఆర్ అండ్ బి ఈఈ గోపి నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నగరానికి పడమర వైపు రెండవ బైపాస్ కావాలని ఇటీవల కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఒంగోలు పట్టణం నుండి టి.నాయుడుపాలెం 'మైనంపాడు, యెండ్లూరు, కందులూరు గ్రామాల మీదుగా వెల్లంపల్లి' వరకు రెండవ బైపాస్ అవసరమని కోరారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మాగుంటను సంబంధిత అధికారులు కలిశారు. రెండువ బైపాస్ గురించి సింగరాయకొండ దగ్గరున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ గురించి మాగుంటతో చర్చించారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఏకగ్రీవం



ఒంగోలు,మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం రీ.నెమ్ 31/17 కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కాబడింది. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు జరిగిన ఎన్నిక నిర్వహణ అధికారిగా పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు పామర్తి రంగారావు నిర్వహించి, నిర్ణయితా సమయానికి వచ్చిన నామి నేషన్లు పరిశీలించి అధ్యక్షులుగా కె.శ్రీధర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి జి.వర్ధన రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.సంజయ్‌బాబు, ఉపాధ్యక్షులు బి.శేఖర్, సహాయకార్యదర్శి సిహెచ్.అజయ్ బాబు, కోశాధికారి వెంకటే శ్వర్లు, కమిటి మెంబెర్స్ డి.సందీప్, జి.రామంజీ నాయక్, జి.రోహిణి, ఎస్.అనిల్ ఏకగ్రీవంగా ఎన్నిక కబడారని ప్రకటించారు. జరిగిన ఎన్నికల ప్రక్రియను రాష్ట్రసహాయకార్యదర్శి ఎండి జుల్ఫిఖర్‌అలి పరిశీలించారు.

## కరవాది ప్రభుత్వాసుపత్రికి ప్రహరీగోడ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

### ఒంగోలు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల హామీ

### సమావేశంలో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన డా. సుందర్‌ప్రసాద్






ఒంగోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కరవది ప్రభుత్వ వైద్యశాల చుట్టు ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని ఆయా వైద్యశాల వైద్యులు డా. సుందర్ ప్రసాద్ కోరారు. శుక్రవారం జరిగిన ఒంగోలు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హాజరయ్యారు. ఆ సమావేశంలో డా. సుందర్ ప్రసాద్ పలు విషయాలు వెల్లడించారు.

ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని గ్రామాల్లో ప్రజలందరికి ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అంతే కాకుండా ఇంటింటా హెల్త్ సర్వేలు 51 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆరోగ్య పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు డా. సుందర్ ప్రసాద్ తెలిపారు. స్పందన ఎమ్మెల్యే దామచర్ల ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి ప్రహరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### రూ.23 వేలు విలువైన సామగ్రి బహుకరణ

గ్రామవాసి ఎన్ఆర్ఐ గొల్లపల్లి సునీల్ సుమారు రూ.23వేలు విలువైన సమాగ్రిని ఆసుపత్రికి బహుకరించారు. ముగ్గురు కూర్చునే ఛైర్, ర్యాక్‌ను అందజేయడంపై డా. సుందర్ ప్రసాద్ వారికి సమావేశంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు సహకారంతోనే ఇంకా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలుగుతామని డా. ప్రసాద్ పేర్కొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానం: ఎంపిడిఓ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం బీసీ, ఈబీసి కుటుంబాలకు చెందిన మహిళలకు కార్పొరేషన్ల ద్వారా కుట్టు మిషన్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఎంపీడీఓ యన్.విజయ శుక్రవారం తెలిపారు. 18 నుండి 50 ఏళ్ల లోపై ఉండాలి, తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ, ఆధార్ కార్డు కలిగిన మహిళలు ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు 45 రోజులకు 8గంటలు, 60 రోజులకు 6గంటలు, 90 రోజులకు 4గంటలు శిక్షణ కాలాన్ని ఎంపిక చేసుకోవాలి. 75 శాతం పైగా హాజరు కలిగిన వారికి సర్టిఫికేట్లతో పాటు ఉచితంగా కుట్టు మిష న్లు పంపిణీ చేయబడును. మండల పరిధిలోని ఆసక్తి కలిగిన మహిళలు ఆయా సచివాలయాల పరిధిలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి బాబురావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి) కుమారుడు సుభాష్ నందినిల వివాహం ఇటీవల జరగ్గా గురువారం సాయంత్రం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సిఎస్ పురంలోని ఆర్.వి.నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వెంట నూతన దంపతుల కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మామిడి పంటపై రైతులకు అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు పంచాయతీలోని కె.రాజుపాలెం గ్రామంలో మామిడి తోటల రైతులతో నూజివీడు ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ కనక మహాలక్ష్మి మామిడి పంటపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంత్రక్నోస్ పక్షి తెగులు నివారణకు సాఫ్ మందును పిచికారి చేయాలని, తోటల్లో వచ్చిన పూత, పిందె రాలకుండా ఉండాలంటే ఒక్కసారే నీటి తడులు పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మం డల ఉద్యానవన శాఖధికారిణి బి.జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## వావిలేటిపాడులో సోషల్ ఆడిట్‌పై గ్రామ సభలు ప్రారంభం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో సోషల్ ఆడిట్‌పై శుక్రవారం గ్రామ సభలు నిర్వహించినట్టు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పేర్కొన్నారు. 2024 సంవత్సరం నుంచి 2025 మార్చి 15వ తేదీ వరకు ఇప్పటివరకు జరిగిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ పనుల గురించి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్టు డిఆర్పి సత్యనారాయణ, షేక్ నూర్ అహ్మద్ జరిగిన పనుల ప్రదేశాన్ని పరిశీలించారు. తొలుత నూతనంగా నిర్మించిన గత ప్రభుత్వంలో సచివాలయ భవనాలు, సైడ్ కాలువలు, సిసి రోడ్లను పరిశీలించడం జరిగిందన్నారు. అయితే ఈ సోషల్ ఆడిట్ బృందం ద్వారా ఈ గ్రామంలో ఎంతమంది ఉపాధి పను లకు వెళ్లారో వెళ్లలేదో వారి కూలీలు వేతనాలు పెండింగ్లో ఏమైనా ఉన్నాయా చేపట్టిన పని అక్కడ జరిగిందా లేదా ఆ పని ఉపయోగంలోకి ఉందా లేదా వాటిపై ఆరా తీసే కార్యక్రమంపై గ్రామాల్లో సోషల్ బృందం నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ ఉపాధి హామీ పనులలో అవినీ తి అక్రమాలు జరిగి ఉంటే ఆ రోజు ఆ ప్రజా వేదికలో సమర్పిస్తున్నట్టు డిఆర్పీలు సత్యనారాయణ, నూర్ అహ్మద్ పేర్కొన్నారు.

# మహిళల భద్రతకు రక్షణ కవచం శక్తి యాప్ : ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళల భద్రతకు రక్షణ కవచం లాంటిది శక్తి యాప్ అని బాపట్ల జిల్లా ఎస్పీ డూడి తెలిపారు. శక్తి యాప్ మహిళలకు ఏవిధంగా ఉపయోగ పడుతుందో, వినియోగించుకునే విధానం గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, ఇతర హింసాత్మక ఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు వారి యొక్క ఫోన్ లలో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. యాప్ ను వినియోగించుకొని ఆపద సమయంలో పోలీసుల తక్షణ సహాయం, సహకారం పొందవచ్చునన్నారు. ఆపదలో ఉన్న మహిళలు యాప్ లో వున్న ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు డయల్ 112 నెంబర్ కు చేరుతుందన్నారు. తద్వారా వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిపై యువకుల దాడి



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామంలో ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో ఓ యువకుడు పై దాడి చేసి గాయపరిచిన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు నియోజకవర్గంలోని నగరం మండలం బోర మాదిగ పల్లి గ్రామానికి చెందిన జుజ్జువరపు సురేష్ అనే యువకుడు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అదే గ్రామానికి చెందిన చందోలు వీరయ్య తన భార్య అయిన మౌనిక కు, అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్ గా పెట్టించాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వీపర్ పోస్టు నుండి మౌనికను తొలగించి సురేష్ తల్లి అయిన సుశీలను నియమించారు. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. అప్పటినుండి తరచుగా ఇరు కుటుంబాల మధ్య చిన్న చిన్న వివాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 13వ తేదీ సాయంత్రం ఇరు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. ఇది మనసులో పెట్టుకున్న చందోలు వీరయ్య, బంగారు రాజు నన్నెపాగ ఉదయ్ కిరణ్, మరో ముగ్గురు వ్యక్తుల సాయంతో దారి కా సి, ఇంటికి వస్తున్న జుజ్జువరపు సురేష్ పై విశక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు.

**దాడిని ఖండించిన బిజెపి నాయకులు :** బిజెపి నగరం మండల అధ్యక్షుడు జుజ్జువరపు సురేష్ పై దాడి అమానుషమని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బేతపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ దారి కాశి చంపాలనే ఉద్దేశంతో చందోలు వీరయ్య, బంగారాజ, ఉదయ్ కుమార్ ముసుగులు వేసుకున్న ముగ్గురు వ్యక్తులు ఇనుప రాడ్లు కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేశారని చెప్పారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## పది విద్యార్థులకు ఫేర్‌వెల్




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేళ్ళమూడుపు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఫేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మొదటి సారిగా పాఠశాల తరుపున పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థి, విద్యార్థినులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. భవిష్యత్తులో చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పాఠశాల విద్యా కమిటి చైర్మన్ పాఠశాల అభివృద్ధి కి తన వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. పాఠశాల సోషల్ ఉపాధ్యావుడు సిరిగిరి కుమార్ పిల్లలకు ప్రోత్సహంగా బహుమతులు అందజేశారు. విద్యా కమిటి చైర్మన్ పదవ తరగతి ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి లేదా మంచి మార్కులు సాధించిన వారికి తగిన బహుమతి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కపిల లాడ్జి సెంటర్ నందు గల మురుగు కాలవలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు కాలవలలో వేయడం వలన మురుగునీటికి అడ్డుపడి కాలవలో పారుతున్న నీరు రోడ్డుపైకి వచ్చి దుర్వాసన రావడంతో స్థానికులు స్థానిక చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌కు తెలియపరచగా శుక్రవారం సందర్శించి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తీసివేసి కాలువలను నీరు పారే విధంగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మురుగు కాలువలను మురుగు నీరు పారె విధంగా చూడాలనే గాని కాలువలను డస్ట్ బిన్ లాగా వాడకూడదని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హానికరమని తెలుసుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడడానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాణిక్యారావు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, రత్తయ్య, నారాయణ, సుబ్బారావు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫేర్వెల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అందరినీ అలరించాయి. ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అనసూయ దేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని ఆమె అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అనసూయ దేవి ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు 9వతరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు జి.విజయ మాణిక్యం, జి.విజయ, కే.కిరణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, సెక్రెటరీ వి.నాగమూర్తి, డి.పోలయ్య, ఎం.మిట్టే నాయక్, టి.వెంకట శివకుమారి, పి.ఎస్. చంద్రమౌళి, కే.శిరీష రాణి, పి.రామా నాయక్, సిహెచ్. రామానాయక్, వై.ఆంజనేయులు, కే.ఆవులయ్య, ఓ.లక్ష్మీనారాయణ, మారుతి, రవణమ్మ, ప్రసాదు, అనిత, సుబ్బారెడ్డి, మధు, సౌజన్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో ఈనెల 15న శనివారం ఉదయం 9 గంటలకు వేద పండితులు నల్లూరి జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరగనున్నది. అనంతరం మధ్యాహ్నం వేలాది మందికి అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో ఈ బ్రహ్మోత్సవం వేడుకలు ఘనంగా జరుగుచున్నవి. సంతనూతలపాడులో ఈ వేడుకలు ఒక పండగ వాతావరణం జరుగుచున్నవి.

## భక్తులకు మజ్జిగ, వాటర్, స్వీట్స్, పంపిణీ




అద్దంకి , మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ, లక్ష్మీనరసింహస్వామి 70 వ వార్షిక తిరుణాళ్ళ సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అద్దంకి బ్రాంచ్ తరపున ఉచితంగా మజ్జిగ ,వాటర్, స్వీట్స్, భక్తులందరికీ పంపిణీ చేయడమైనది.. ఉదయం 10 గంటల నుండి సాయం త్రం ఐదు గంటల వరకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచి మేనేజర్ వి. మాధవ్ కృష్ణ, ఎల్ఐసి కి సంబంధించి వివిధ బ్రోచర్స్ ఆవిష్కరించినారు. ఈ సన్వాద్రుబంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అత్యవసరమైన లైఫ్ ఇన్సూరెన్స్ లో అందరూ భాగస్వాములు కావాలని, వారి వారి అవసరాలకు అను కూలంగా ఉన్న కొత్త ప్లాన్స్ అన్వయిం చుకొని వారి మరియు వారి బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎం ఎండి ఖాదర్ మస్తాన్, యూనియన్ సెక్రటరీ తోటకూర సత్యనారాయణ, చుండూరు నరసింహారావు, కోట శ్రీనివాసరావు, భాస్కర శ్రీనివాసరావు, ఆర్టీసీ సుబ్బారావు, వల్లెం నాగేశ్వ రరావు, మరియు ఇతర ఏజెంట్స్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంటా వెంకట రమణారెడ్డికి ఘన సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో రెండవ సారి దోర్నాల మండల కన్వీనర్‌గా గంగా వెంకట రమారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా గంటా వెంకట రమణా రెడ్డిని బొమ్మలాపురం-2 ఎంపీటీసీ పొందుగుల వెంకటరెడ్డి, పడమటి పల్లె వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు చెల్లించండి

### పలు గ్రామాల్లో పర్యటించిన సిపిఎం బృందం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజాచైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం మర్రిచెట్లపాలెం, నిప్పట్లపాడు పంచాయతీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా మర్రి చేట్లపాలెం ఎస్సీ కాలనీలో గుడి వద్ద బోరు రిపేర్ చేయించాలని సంవత్సరం నుండి అధికారులు పట్టించుకోలేదని, సైడ్ కాలవలో బూడిపోయి ఉన్నాయని వర్షాకాలం వస్తే ఎక్కడ నీరు అక్కడ నిలబడి పోతుందని పూడికలు తీయాలని కోరుతున్నారు ఇళ్ళమధ్యలో గుండాహై వోట్ విద్యుత్ తీగలు ఉన్నాయని వాటిని పక్కకు మార్చాలని కోరుతున్నారు నిప్పట్లపాడులో ఉపాధి కూలీలకు ఆరువారాల బిల్లులు బకాయిలు ఇవ్వాలని, పని చేసిన రోజులు స్లిప్పులు ఇవ్వాలి, పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లా పల్లి ఆంజనేయులు మండల నాయకులు శీలం ఆదినారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, నుగ్గు శ్రీను, ప్రభుదాస్, చెన్నకేశవులు, ఎం శ్రీను, ఆదాము తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఘనంగా హెూలీ వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలను శ్రీ సాయి మల్లికార్జున రెసిడెన్సి, నాగరాజు పల్లి రోడ్డు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యం.కోటేశ్వరరావు, కార్యదర్శి యం.సాంబశివరావు, టి.సాంబశివరావు, డా.కె. సుబ్రహ్మణ్యం, ఆపార్టమెంట్ అధ్యక్షుడు కోటేశ్వర రావు, వార్డు సభ్యులు శ్రీనివాసరావు, చిన్న పిల్లలు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు విజయవంతం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కోరిగుంట్లలోని వెంకయ్య ఆశ్రమంలో డేగరముడి గ్రామ వాస్తవ్యులు పూజిత కుమారి పుట్టినరోజు సందర్భంగా భర్త పోట్రు రాజేష్, మామయ్య రమేష్ బాబు, మరిది అవినాష్ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జె.రవీంద్రబాబు, జె.నాగేశ్వరరావు, ఎన్.శ్రీనివాసరావు, కె.సింగయ్య, జె.నాగేశ్వరరావు, ఎన్.హనుమంతరావు, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవిత వికాసం జీవన విధానానికి దిక్సూచి జీవన సౌరభాలు



కొమరోలు, మేజర్‌న్యూస్: వ్యక్తి సంతృప్త జీవిత వికాసానికి, సక్రమమైన జీవన విధానానికి దిక్సూచి లాంటిది జీవన సౌరభాలని 'జీవన సౌరభాలు' పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ఎడిటర్ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం కోటేశ్వరరావు తెలియజేశారు. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం కొమరోలు గ్రామానికి చెందిన నాదెళ్ల వెంగయ్య చౌదరి తన 75 ఏట ఎన్నో విలువైన పుస్తకాలు నుండి మేధావులు తెలియజేసిన విలువైన ఆణి ముత్యాలను సేకరించి, వ్యక్తి సక్రమ జీవన విధానానికి, సంతృప్తికరమైన జీవిత వికాసానికి ఉపయోగపడు తుందన్న ఉద్దేశంతో 75 ఆణిముత్యాలను క్రోడీకరించి, జీవన సౌరభాలు అనే పుస్తకం రూపంలో ముద్రించి సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషి, తపన గౌరవించదగినదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో గొప్ప ఆణిముత్యాలను సేకరించి రచించిన జీవన సౌరభాలు పుస్తకాన్ని విశాలాంధ్ర పబ్లికేషన్లో ముద్రించేందుకు ఉత్సాహం చూపటం, ఇదే పుస్తకాన్ని తాను ఆవిష్కరించడం తనకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నానని ఎడిటర్ కోటేశ్వరరావు తెలియజేశారు. జీవన సౌరభాలు పుస్తక ఏర్పాట్లు ఆణిముత్యాలు లాంటి అంశాలను సేకరించడంలో తనకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు వెంగయ్యచౌదరి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం రిటైర్డ్ ఉప విద్యాశాఖ అధికారి అమరేశ్వరరావు, విశాలాంధ్ర పబ్లికేషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొని వెంగయ్య చౌదరిని అభినందించారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో గరికమెట్టలోని చీమకుర్తి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏకలవ్య సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ (ప్యాడ్లు, పెన్నులు), పరీక్ష సెంటర్‌కు వెళ్ళటానికి ఆటో రవాణా ఖర్చులకు 2500 ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా అణగారిన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాస రావు మాట్లాడుతూ పరీక్షా సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికిలోను కాకుండా పట్టుదలతో పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు సాధించి గురుకుల పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిలకు భవిష్యత్తుకు తొలిమెట్టు 10వ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించటం అని అన్నారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు ఏకలవ్య సేవాసమితి సహకారంతో 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించ బోయే విద్యార్థులకు ప్రథమ రూ.5000 ద్వితీయ రూ.3000 తృతీయ రూ.2000 ప్రోత్సాహ బహుమతుల్ని ప్రకటిం చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు చింత క్రింద అశోక్‌కుమార్, చీమకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, సోమ శేషాద్రి,గంగిరెడ్డి సుందర రామి రెడ్డి, పాదిలి కాశయ్య, చీమకుర్తి మార్కండేయ యువజన సంఘం పుత్తూరు ఆంజనేయులు, జెఏసి ప్రధాన కార్యదర్శి చింతల పాలెం యలమంద బాబు, కరెంటు లైన్ మెన్ కందుకూరు సురేష్ బాబు, గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు మధుబాబు, రుద్రనాయక్, కేశవులు నాయక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల స్పోర్ట్స్‌మీట్ సంబరాలు





కందుకూరు, మేజర్‌న్యూస్:డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్ లో భాగంగా లాయర్ పేట,విఐపి రోడ్డు,భాగ్యనగర్, మంగమూరు రోడ్డు కందుకూరు, చీమకుర్తి, సింగరాయకొండ చైతన్య పాఠశాల బ్రాంచల మధ్య విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ రాజేశ్వరి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ శివకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అలాగే ప్రిన్సిపల్స్ తంబి హర్షవర్ధన్ శేషయ్య అపర్ణ లక్ష్మణ్ సురేష్, నీలిమల ఆధ్వర్యంలోఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల ఆటల పోటీలు నిర్వహించడం వల్ల వారిలో మానసిక ఉల్లాసం, క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యం పెంపొందుతాయని అన్నారు. ఈ సందర్భంగాగెలుపొందిన విద్యార్థులకు బహుమతుల్ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు ఎమ్మెల్యే బిఎన్ బహుమతులు ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని శర్మ కాలేజీ గ్రౌండ్‌లో కెనరాబ్యాంక్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విన్నర్ కెనరా ఛాంపియన్స్ టీం, రన్నర్ కెనరా స్ట్రైకర్స్ టీంలకు మెమోంట్‌లను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్, వివిధ క్రికెట్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ కమిటీ చైర్మన్ల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే ముత్తుముల

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని తురిమెల్ల గ్రామంలో శ్రీ లక్ష్మి మాధవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా బెల్లంకొండ శ్రీనివాసరావు, శ్రీ వీరేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా గుడిపాటి చిన్న వెంకటయ్య ప్రమాణ స్వీకార మహెూత్స కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యేముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురి చేత ఎమ్మెల్యే సమక్షంలో స్వీకారం చేయించగా, ఎమ్మెల్యే వారికీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదా సుభద్ర, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కనీసం మద్దతు ధరపై కందులు కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాని ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, కూటమి నాయకులు చేతులు మీదుగా కొబ్బరికాయ కొట్టి కందులు కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ స్పెషల్ ఇంచార్జి కే.వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు జి.రత్నకుమార్, టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్ద కాశయ్య కాలంగి శ్రీనివాసులు, గోసు నరసింహ, గోసు వెంకటేశ్వర్లు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గాయం లక్ష్మీరెడ్డి, టిడిపి,జనసేన నాయకులు గుంటు ప్రేమ్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రోళ్ళ వారి వివాహ మహెూత్సవం



పొదిలి, మేజర్‌న్యూస్:మాజీ వార్డు సభ్యులు, శివాలయం పాలకమండలి సభ్యులు రోళ్ళ శ్రీనివాసులు, సత్య నాగమణి ల ఏకైక కుమార్తె భవ్య అక్షిత (బి.డీ.ఎస్), నవీన్ కుమార్ (బి.డి.ఎస్) వివాహ వేడుకలు దర్శి లోని శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి.వివాహ మహెూత్సవంలో బంధుమిత్రులు, నాయకులు, జర్నలిస్టులు. కార్యక్రమంలో శివరామకృష్ణ , వెన్న వెంకటేశ్వర్ రెడ్డి, షేక్ గౌస్ బాషా, ముల్లా బడే, రామ్ కోటిరెడ్డి, షేక్ అహ్మద్, భానుచందర్, వెంకట్రావు, రాజశేఖర్ రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.





# వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి రథోత్సవం

## ఆకట్టుకున్న భారీ విద్యుత్తు ప్రభలు - శింగరకొండకు తరలివచ్చిన భక్తులు

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ 70వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి వారికి రథోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగవైభవంగా జరిగింది. వేదమంత్రోచ్ఛారణల మధ్య సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి వారిని మాడవీధుల్లో ఊరేగించారు. పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమాలు కొనసాగించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు, తిరునాళ్ల ప్రత్యేక అధికారిణి ఆర్.రమణమ్మలు పర్యవేక్షించారు.

### కాంతులీనుతున్న విద్యుత్తు ప్రభలు

వార్షిక తిరునాళ్లకు మొత్తం ఐదు విద్యుత్తు ప్రభలు, కోలాట, భజన ప్రదర్శనలు నిర్వహించారు. దిగువన ప్రసన్నాంజనేయస్వామి. కొండపైన లక్ష్మీనరసింహస్వామి ఆలయాల వద్ద విద్యుత్తు దీపాల కాంతులు వెదజల్లాయి.



స్వామివార్ల ప్రతిమలతో దీపాలంకరణ చేపట్టారు. నాలుగు విద్యుత్తు ప్రభలను తెలుగుదేశం పార్టీ తరపున ఏర్పాటు చేయగా బీసీవై తరుపున ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ప్రభ దర్శన నిమిత్తమై ఆలయానికి వచ్చిన భక్తులను ఆకట్టుకుంది. ఆర్టీసీ బస్సులు రాకపోకలను గోపాలపురం మీదుగా మళ్లించడంతో రవాణాకు ఆటంకం లేకుండా పోయింది. అదనపు పోలీసు బలగాల రాకతో ఎలాంటి ఇబ్బంది లేకుండా తిరునాళ్ళ విజయవంతం చేశారు.



# హోలీ వేడుకల్లో ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: హోలీ పండుగ సందర్భంగా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పిల్లలతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీతో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పలువురూ సిబ్బంది ఎస్పీకి రంగులు పూసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది, పిల్లలకు జిల్లా ఎస్పీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై విజయానికి సంకేతంగా నిర్వహించేది హోలీ పండుగని, ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందం, శాంతిని నింపాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో హోలీ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను జరుపుకోవాలని, ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఐటి కోర్ సిఐ సూర్యనారాయణ, ఆర్ఐ రమణారెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు నియోజకవర్గ అభివృద్ధికి సులభతరం

## మీడియా సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి పలు అంశాలను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జీరో అవర్‌లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పలు అంశాలపై ఆమోదం పొందామని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ. పర్యాటక రంగం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి, తాగునీరు, పంటల సాగుకు, ప్లాస్టిక్ రహిత బాపట్ల, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, పలు అంశాలపై నిధులు కేటాయింపునకు కృషి చేసి పలుమార్లు ఆయా శాఖ మంత్రుల వద్దకు ఆయా శాఖ అధికారుల వద్దకు వెళ్లి క్షుణ్ణంగా వివరించి ఆమోదముద్రకు విజయం సాధించడంతో బాపట్ల ప్రజాప్రతినిధిగా చేసిన కృషి ఫలించిందని ఎమ్మెల్యే నరేంద్రవర్మ తెలిపారు. త్వరలోనే పట్టణంలో పురపాలక సంఘం ఎన్నికలు పాత వార్డులతో ప్రణాళిక సిద్ధమవుతున్నాయన్నారు. ఎన్నికల ద్వారా 15, 16 కమిషన్ నిధులు కోట్లలో రానున్నయని తెలిపారు. పర్యాటక రంగంలో మొదటి ప్రాధాన్యతగా సూర్యలంక సముద్ర తీరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రెండో దశ ప్రాధాన్యతగా బోటు టూరిజం 18 కిలోమీటర్ల మేరా కాలువలో ఆదర్శ నగర్ నుండి నిజాంపట్నం వరకు పర్యాటకంగా కుటుంబ సమేతంగా గడిపేందుకు పడవ ప్రయాణం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మూడో ప్రాధాన్యతలో చీరాల ఓడరేవు నుండి



దండుబాట రోడ్డు స్టేషన్ పక్కన ఉంది. సూర్యలంకకు అనుసంధానం చేస్తున్నట్లు మూడు విభాగాలుగా చేయనున్నట్లుగా ప్రస్తావించినట్లు తెలిపారు. త్రాగునీరు విషయమై 1880లో 25,000 మంది జనాభాకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని ఇప్పుడున్న సుమారు లక్ష పైబడి జనాభాకు అనుగుణంగా 30 సంవత్సరాల తరువాత రెండు లక్షల జనాభా పట్టణానికి ఉన్న సరిపడా రెండో మంచినీటి చెరువును విషయమై జీరో అవర్లో ప్రస్తావించానని దానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విద్యుత్ సంస్కరణలపై శాసనసభ్యులకు దిశా నిర్దేశం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో అనేక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందని ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితంగా 2 కెవి సౌరవిద్యుత్ అందిస్తుందని తెలిపారు. పగలంతా విద్యుత్తు ఉచితంగా వాడుకుంటూ మిగులు విద్యుత్తు గ్రిడ్ కు అనుసంధానం చేస్తూ రాత్రిపూట వరకు ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ వినియోగించుకునేటట్లు ప్రతిపాదనలు సిద్ధం చేశారని. వారు చేయాల్సిందల్లా అంగీకార పత్రంపై సుముఖం చూపటం ఆలస్యమన్నారు. వెంటనే సౌర విద్యుత్ పరిశ్రమ ప్రతినిధులు వచ్చి పరికరాలను బిగిస్తారని తెలిపారు. సోలార్ విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేయడం ద్వారా మిగులు విద్యుత్‌తో యూనిట్‌కు 2రూ.90 పైసలు ఆదాయం వస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు పట్టణం గ్రామాలలో పదివేల కనెక్షన్లు మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీసీలకు 3 కె.వి 80,000 సబ్సిడీతో 2 కె.వి 60,000 సబ్సిడీతో, ఓసీలకు 70,000 సబ్సిడీతో ఏర్పాటుకు వారం రోజుల్లో ప్రతిపాదనలో వస్తాయని తెలిపారు. రాష్ట్రమంతటా రెండు లక్షల లబ్ధిదారులకు అందించడం ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద రాష్ట్రంలో 20 లక్షల మంది లబ్ధి పొందితే మన రాష్ట్రానికి 4000 మెగా వాట్స్ విద్యుత్ ఆదా అవుతుందన్నారు. 24 నుండి నియోజకవర్గంలో వార్డులు వారీగా గ్రామాల వారీగా సందర్శించి ప్రజలలో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వారానికి ఒకరోజు పంచాయతీలో పార్టీ బలపేతా నికి అడుగులు వేనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# మేలో బకాయిలకు నిధులు విడుదల

## ఎస్సీ, ఎస్టీ కేసుల్లో సత్వరమే ఉద్యోగాలిచ్చేలా చర్యలు

## దళిత నేత నీలం నాగేంద్రతో మంత్రి స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో రిలీఫ్ బకాయిలను చెల్లించేందుకు మే నెలాఖరుకల్లా నిధులు విడుదల చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం ఒంగోలులోని కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వచ్చిన మంత్రి స్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను నాగేంద్ర మంత్రి స్వామి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏడాదికి రెండుసార్లు జరగాల్సిన స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు రాష్ట్రంలో సక్రమంగా జరగటం లేదన్నారు. చివరి స్టేట్ కమిటీ సమావేశం 2021 ఫిబ్రవరి 4న వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలైనా ఒక్క సమావేశం కూడా జరగలేదన్నారు. నీలం నాగేంద్ర ప్రస్తావించిన సమస్యలను ఆలకించిన మంత్రి స్వామి మాట్లాడుతూ మే నెలాఖరుకల్లా ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ బకాయిలు చెల్లిస్తామన్నారు. మంత్రి స్వామిని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి కసుకుర్తి ఆగమన రాజు, ఎస్టి సంఘు నాయకులు గంటా సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

# శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు శుక్రవారం పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని పిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో తాళ్లూరి శేషయ్య కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నగరంలోని సంతపేట నందు నాగలక్ష్మి అమ్మవారి పసుపు కుంకుమ సమర్పణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎస్.టి నాయకులు లక్ష్మి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని 3వ డివిజన్ నందు నల్లూరి నరసింహారావు కుమారుని వివాహ సందర్భంగా ఏర్పాటుచేసిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. నగరంలోని 48వ డివిజన్ దిబ్బల రోడ్డు నందు పతకమూరి వెంకట నరసయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. ఒంగోలు మండలం సర్వేరెడ్డిపాలెం గ్రామం నందు మక్కెన తిరుపతిస్వామి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.







## 16న బాపట్లలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం బాపట్ల పట్టణం కాపు కళ్యాణ మండపం లో నిర్వహించనున్నట్లు తెలిపారు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పవన్ కుమార్. ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ పాల్గొంటారు. ఈ సమావేశాలు మార్చ్ 16 వ తారీకు ఉ.9:00 గం. నుండి సా. 6.00 గం వరకు జరుగుతాయి అని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లవరపు పవన్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో నెలకొన్న విద్యారంగా స్థితి, ఏబీవీపీ యొక్క భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరుగుతుంది వారు పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ఎపిటీఎఫ్ విద్యాసదస్సుకు భారీగా తరలిన ఉపాధ్యాయులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటీఎఫ్) ఆధ్వర్యంలో పాఠశాలల పరిరక్షణ ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై జరగనున్న విద్యాసదస్సుకు శుక్రవారం ఎపిటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె.యస్ ఆనందబాబు,షేక్ నాయబ్ రసూల్ నాయకత్వంలో మండల కేంద్రమైన సి.ఎస్.పురం నుండి సుమారు 40మంది ఉపాధ్యాయులు పలు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం విద్యారంగం అభివృద్ధికి పాఠశాలల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు గురించి విద్యాసదస్సు నందు చర్చించనున్నట్లు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, ఎపిటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్, తురుమెళ్ళ నవీన్ లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2024-25 విద్య సంవత్సరం గాను ఈనెల 17వ తేదీ నుండి 31 వరకు జరగబోయే పరీక్షలకు చెరుకుపల్లి మండలం నుండి 651 మంది విద్యార్థులు హాజరు కాబోతున్నారు అని వారు తెలిపారు. పరీక్షలకు సంబంధించిన నాలుగు పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 168 మంది విద్యార్థులు, గుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 164 మంది విద్యార్థులు, కావూరు ప్రభుత్వ పాఠశాలలో 158 మంది విద్యార్థులు, గూడవల్లి వనజ చంద్ర స్కూల్లో161 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయునున్నారు అని వారు తెలిపారు. ప్రశ్నాపత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్టు వారు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రకోట గ్రామంలో దర్శనం వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, టిడిపి మండల కన్వీనర్ మల్లికార్జున్‌రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, లాయర్ కాశయ్య, ఎస్కే మాబు, కొప్పుల సుబ్బారెడ్డి, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, దేవయ్య, శేఖర్ బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మార్క్సిస్టు సిద్ధాంత వేత్త కారల్ మార్క్సకి విప్లవ జోహార్లు




బాపట్ల, మేజర్‌న్యూస్: కౌలు రైతులు, సన్న, చిన్నకార రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా రైతుల శ్రమని కార్పొరేట్ వ్యాపార వర్గాలు దోచుకుంటున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ అన్నారు. శుక్రవారం శ్రమజీవులతో కలిసి కారల్ మార్క్స్142వ వర్ధంతిని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో డ్రైవర్స్ కాలనీలో నిర్వహించారు. మేకల ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ శ్రామిక వర్గ పక్షపాతి కార్ మార్క్స్ 158 సంవత్సరాల క్రితం క్యాపిటల్ మొదటి రచన పూర్తి చేసి కష్టజీవులకి అండగా నిలిచిన శ్రామిక వర్గ మేధావి కారల్ మార్క్స్ అని అన్నారు. సరుకులు అమ్మే పనిలో ప్రపంచీకరణ మార్కెట్ యువతి, యువకుల శ్రమని ఏ విధంగా దోచుకుంటుందో 141 సంవత్సరాల కిందటే గుర్తించిన మేధావి కారల్ మార్క్స్ అని అన్నారు. అమెజాన్, రిలయన్స్ డీమార్ట్,వెస్ట్ సైడ్ లాంటి బహుళజాతి వ్యాపార సంస్థలు మినీ కిరాణా వ్యాపారుల బ్రతుకులని ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. నిరుపేద కుటుంబాలు కార్పొరేట్ విద్యను కొనలేకపోతున్నాయని అన్నారు. వ్యవసాయ రంగంలో ఉపాధి లభించక కష్టజీవులు వలసలు పోతున్నారని అన్నారు. వివిధ రంగాలలో ఉపాధి పొందే కార్మికులకు ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ వలన ఉపాధి లేకుండా పోయింది అని అన్నారు. ప్రపంచీకరణ ప్రైవేటీకరణలకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం బాపట్ల మండల నాయకులు పి.పోలమ్మ, ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు జె. కల్పన, పి.లక్ష్మి, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు సయ్యద్ హఫీజ్, వి.విజయ్ ఇంటి పని వంట పని కార్మిక సంఘం నాయకులు ఎస్.కె బాజిద తదితరులు పాల్గొన్నారు.

# బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రారంభం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అంబేద్కర్ భవన్ లో బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలసదనం, శారా ఫెయిత్ ఫౌండేషన్ విద్యార్థినీ, విద్యార్థుల మధ్య ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ట్రస్ట్ ట్రెజరర్ ఏపూరి బాబురావు మాట్లాడుతూ మా ట్రస్ట్ చిన్నపిల్లలు, వృద్ధులకు సేవ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని, సమాజంలో ఎవరైతే ఆసరా లేని వారు ఉంటారో వారికి మా ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి.పురుషోత్తం మాట్లాడుతూ పిల్లలకు సేవ చేసేటువంటి అవకాశం అందరికి రాదని,ఈ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ఫౌండర్ ప్రెసిడెంట్ సలగల ఎలీషా బాబు మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ,విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించడం జరిగింది. తదనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బడుగు కిషోర్,అడ్వకేట్స్ మధుబాబు,కిషోర్,యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్ తిరువీధుల శంకర ప్రసాద్, కాగిత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు వేగవంతం చేయాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల మేజర్ పంచాయతీలోని అయినముక్కలలో 49 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులలో జాప్యం జరగకుండా త్వరగతిన హాస్పిటల్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ ఆసుపత్రి పూర్తి అయితే పశ్చిమ ప్రాంత గిరిజన ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోగలమని తెలిపారు. ఈ ప్రాంత గిరిజనులకు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తిచేసేందుకు ఓటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గిరిజన ప్రజలకు వైద్య సేవలను మరింత సేవా చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నది. మెరుగైన వైద్యం అందించాలని భావిస్తుంది. ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేసే దిశగా అడుగులు వేస్తుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిష్టికి తీసుకు వెళ్లాను. త్వరితగతిన స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తయితే మైదాన గిరిజన ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణంలో కదలిక వచ్చింది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, టిడిపి సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, లాయర్ కాశయ్య, ఎస్కే మా బు, ఈదర మల్లయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి శేఖర్ బాబు, తంగిరాల చెన్నారెడ్డి, బోళ్ల బాలకృష్ణ, గుండారెడ్డి వెంగల్ రెడ్డి, దేవయ్య, ఎస్కే మంజూరు, రామ్ శెట్టి కృష్ణ, ఎస్కే బాషా, ఎస్కె రఫీ, పటాన్ ఖాన్, భూమిని మంతన్న, ఎలకపాటి చెంచయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం బెంగుళూరు నగరంలో బెళహందూరు ప్రాంతంలో సమ్మన తిరపతయ్య, సమ్మన రమణయ్య ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు జనసైనికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా 2014వ సంవత్సరంలో జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి పోరాటం చేస్తూ సమాజానికి అవసరమైన వసతుల కల్పనకు రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి అవినీతి రహిత సమాజం స్థాపనకు కృషిచేసి సుమారు 11 సంవత్సరాల అనంతరం ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూరుశాతం స్థానాలు గెలిచి టిడిపి బిజెపి ఘనవిజయం సాధించి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంలో కీలకపాత్ర వహించినట్లు రాష్ట్రంలో జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మరింత అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మన తిరపతయ్య, ఇండ్ల రామకృష్ణ, సమ్మన రమణయ్య పలువురు జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## 26న రేపల్లె బార్ అసోసియేషన్ ఎన్నికలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఈనెల 26న రేపల్లె బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ న్యాయవాది గుజ్జర్ల మూడి ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు 2025 -2026 సంవత్సరమునకు గాను ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ, కోశాధికారి. మార్చి 26వ తేదీ ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు ఎన్నికల నిర్వహిస్తామన్నారు. అనంతరం 17వ తేదీ, 18వ తేదీ నామినేషన్ల స్వీకరణ. పరిశీలన ఉపసంహరణ మార్చి 19వ తేదీ.26వ తేదీ ఎన్నికలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికలు జరుగుతాయని అదే రోజు సాయంత్రం ఐదు గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ఫలితాలు వెలువడతాయని ప్రశాంత్ కుమార్ వివరించారు.

## ఉచిత వైద్య శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 70వ వార్షిక తిరునాళ్ళ సందర్భంగా తిరునాళ్లకు వచ్చు భక్తుల సౌకర్యార్థం ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శింగరకొండ గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. డాక్టర్ సిహెచ్ వంశీ కృష్ణ సహకారంతో శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం వరకు పగలు, రాత్రి నిరంతరం ఈ ఉచిత వైద్య శిబిరం జరిగింది. అన్ని రకాల ఎమర్జెన్సీ కేసులకు అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రాథమిక వైద్యం అందించారు. షుగర్ , బీపీ పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. అత్యవసర వైద్యం కోసం అంబులెన్సు ను అందుబాటులో ఉంచడం జరిగింది.

## మహిళలకు చీరెలు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం దండుబాటలోని మజీద్ సమీపంలో 16 మంది నిరుపేద మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి పాల్గొని మహిళలకి చీరెలు అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి ( కెప్టెన్ ఆర్మీ రిటైర్డు ) ,షేక్ ఇబ్రహీం, షేక్ బహదూర్ బాష ,షేక్ జిలాని ,షేక్ జానీ బాష ,షేక్ గఫూర్ ,షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్ సంబరాలు

దర్శి, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్‌లో భాగంగా దర్శి శ్రీచైతన్య పాఠశాల క్రీడా ప్రాంగణంలో అద్దంకి, మార్కాపురం, కంభం, పామూరు, కనిగిరి, దర్శి శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్‌ల మధ్య విద్యార్థులకు ప్రిన్సిపల్స్ రవీంద్రబాబు, ఆదినారాయణ, జాన్ బాబు, బాషా, బాలరాజు, శ్రీనివాస రావు, ఉదయశ్రీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి దర్శి ఎస్ఐ యం.మురళి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల పోటీలు నిర్వహించడం వల్ల వారిలో మానసిక ఉల్లాసం, క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యం పెంపొందుతాయని అన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రములో ఏజిఏం అంజయ్య, ఆర్ఐ అనిల్, కోర్డినేటర్ వీరాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అందరూ ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సాహించారు.

## కాటేరు వాగుపై వంతెన నిర్మాణానికి గొట్టిపాటి లక్ష్మి కృషి చేయాలి




దర్శి, మేజర్‌న్యూస్: పొదిలి రోడ్డులోని కాటేరు వాగు పై బ్రిడ్జ్ నిర్మాణంకు దర్శి నియోజకవర్గం టిడిపి గొట్టిపాటి లక్ష్మి కృషి చేయాలని సిపియం నాయకులు కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా వాగుని సిపియం నాయకులు పరిశీలించారు. ఆర్.టి.ఓ ఆఫీసు వద్ద పొదిలి రోడ్డులో ఉన్న కాటేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం దరిశి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాల నుంచి చప్టా మొత్తం పగిలిపోయి, గుంతలు ఏర్పడినా ఇక్కడ నుంచి గెలుపొందిన ప్రతినిధులందరూ ఎన్నికలప్పుడు బిడ్జీ నిర్మిస్తామని వాగ్దానం చేయటం మినహా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించడం గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పందించి బ్రిడ్జికి నిధులు కేటాయించి, పనులు ప్రారంభించి బిడ్జి పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు, మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు, ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, ఎస్.కె.కాలే బాషా, కెవి పిచ్చయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కదిరి బాబురావు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పాడె సాలమ్మ మనుమడు టిడిపి నాయకులు పాడె పెంచలయ్య కుమారుడు హరి నారాయణ వివాహ వేడుకల్లో గురువారం రాత్రి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని పెండ్లి కుమారుడు హరినారాయణను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు ఉన్నారు.

## నేడు స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివాస్

దర్శి, మేజర్‌న్యూస్: నగరపంచాయితీ కార్యాలయ పరిధిలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ నిర్మూలనపై కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. దరిశి నగరపంచాయితి కార్యాలయం నుండి గడియార స్థంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవ హారం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడకం వలన కలుగు నష్టాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మానికి దర్శి నియోజకవర్గ తేదేపా ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, చైర్‌పర్సన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొంటారని తెలిపారు.

# ప్రభుత్వ పథకాలకు అర్హత పొందాలి: తూనుగుంట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఉగాది పండుగ తరువాత రాష్ట్ర ప్రజలకు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రకటించనున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్లసాయిబాబా శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పథకాలను పొందాలకునే ప్రజలు వెంటనే చేయాల్సిన విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నానని తెలిపారు.దయచేసి ఆయా విషయాలను తెలుసుకొని దానికి అనుగుణముగా ప్రజలందరూ సదరు పథకాలు పొందగలరని కోరుచున్నానని తెలిపారు.ప్రభుత్వము ద్వారా పొందే సంక్షేమ పథకాలలైన పెన్షన్ లు,రేషన్ కార్డులు,తల్లికి వందనం,రాయితీ ఋణాలు, వ్యవసాయశాఖ ద్వారా,డ్వాక్రా సంఘాల ద్వారా,ప్రభుత్వ గృహాలు,పొందాలన్న,ఇవే కాక ఇకనుండి ప్రభుత్వము ద్వారా ఏవిధమైన సహాయం పొందాలన్న వెంటనే గ్రామ సచివాలయాలకు వెళ్ళి అక్కడి సిబ్బందిని కలసి ప్రభుత్వ సర్వేలో మీ కుటుంబాన్ని మ్యాప్ చేయించుకుంటే నే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారన్నారు.భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామాలలోని ప్రజలు అందరూ తమ తమ కుటుంబ సభ్యులు అందరి తరపున ఎవరైనా ఒకరు తమ రేషన్ కార్డు,ఆధార్ కార్డు,ఓటర్ కార్డు మరియు ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ ఫోన్ తీసుకుని, సచివాలయం వద్ద గల సిబ్బందిని కలసి తమ కుటుంబ సమాచారాన్ని ప్రభుత్వ సర్వే డేటాలో నమోదు చేయవలసినదిగా తెలపాల న్నారు.పలు కుటుం బాలలోని భార్య భర్త పిల్లలు వేరు వేరు క్లస్టర్లలో నమోదై ఉన్నారు.అటువంటి వారు వెంటనే సచివాలయంలో సంప్రదించి అందరూ ఒకే కుటుంబంలో ఉండేటట్టుగా మ్యాప్ చేయించుకోవలసిన బాధ్యత మీపై ఉందన్నారు.అలా కాని పక్షంలో కుటుంబం అంతా ఒకే చోట ఉండరు కనుక అది ఇబ్బందికరం, కనుక సచివాలయంలో మీ కుటుంబ సర్వే స్టేటస్ తెలుసు కొనుటకు సచివాలయ సిబ్బందిని వెంటనే సంప్రదించాలని సాయిబాబా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాల అమలు కొరకు అనేక సర్వేలు జరుగుతున్నాయి,అటువంటి సర్వేలలో మీ కుటుంబం మ్యాప్ అఇందా లేదా అని తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు.కనుక మీ ఆధార్ తో లింక్ అయిన టెలిఫోన్లు తీసుకుని సచివాలయంలో సంప్రదించా లన్నారు. ఆఫీసు పని చేయు సమయాలలో సచివాలయాలకు వెళ్ళి సిబ్బందిని కలసి మీ కుటుంబ సమాచారం ను ప్రభుత్వ సర్వే డేటాలో నమోదు చేయించుకోవాలని. ఇప్పుడు కనుక మీ కుటుంబ సభ్యుల డేటాను సర్వేలో నమోదు చేయించుకోకపోతే ఇక నుండి ప్రభుత్వ పథకాలు పొందటములో ఇబ్బంది జరగవచ్చునన్నారు. ఈ విషయాలలో మీకు ఏ విధమైన సమాచారము, సహకారము కావాలన్నా స్వయముగా గాని లేక నా ఫోన్ నెం. 85002 21221 కు ఫోన్ చేసి తెలుసుకో వచ్చునని సాయిబాబా తెలిపారు.

# విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఛలో పిఠాపురం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఉవ్వెత్తున ఎగసిన ఉత్సాహంతో జన సైనికులు యాత్రగా కదిలారు. ఆటుపోట్లను ఎదుర్కొని ఎదురు నిలిచిన తమ నాయకునికి అండగా నిలిచేందుకు ఉక్కు పిడికిలి బిగించారు. శుక్రవారం జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించనున్న సభకు బాపట్ల జనసేన నాయకులు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో బాపట్ల నుంచి భారీ సంఖ్యలో జన సైనికులు పిఠాపురం సభకు తరలి వెళ్లారు. తొలుత ఆవిర్భావ దినోత్సవం సభ పోస్టర్ ను విన్నకోట సురేష్, గుంట్టుపల్లి తులసి కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన జనం గుండెల్లో నుంచి నిప్పుకణికలా ఉద్భవించిన పార్టీ జనసేన అని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక పార్టీ పుట్టిన రోజు మాత్రమే కాదని, ఒక ఆశయం, ఒక సంకల్పం, ఒక నూతన శకానికి నాంది పలికిన రోజని చెప్పారు. ప్రశ్నించడానికే పుట్టిన పార్టీ పాలించేలా ఎదిగినందుకు గర్వంగా ఉందన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, అవినీతి, అన్యాయాలను రూపుమాపడమే జనసేన లక్ష్యమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించడం, రైతులకు న్యాయం చేయడం, మహిళలకు భద్రత కల్పించడం, పేదలకు విద్య, వైద్యం అందించడం కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ఇది ఒక ఉద్యమమని చెప్పారు. కర్లపాలెం నాయకుడు సురేంద్ర బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి ఆంజినేష్, పిట్టల వాని పాలెం నాయకుడు మడసాని బాలాజీ, దాసరి వినోద్, తిరుమలశెట్టి సాగర్, టీడీపీ నాయకులు భీమా కోటేశ్వరరావు, కామిశెట్టి సాయి, పెద్ది నాగు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ టీచర్‌పై కత్తితో దాడి



రేపల్లె, మేజర్‌న్యూస్: సరదాగా మాట్లాడుకున్న మాటలను సీరియస్ గా తీసుకున్న ఓ జులాయి, ప్రైవేట్ స్కూల్ టీచర్ పై కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని జంగాలపాలెంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు కొమరబత్తుని శ్యాం కుమార్, అతని సోదరుడు శ్రీనివాసరావు ప్రైవేట్ స్కూల్ టీచర్లు పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన కనపర్తి నాగేంద్రబాబు గ్రామంలో ఆడపిల్లలకు సంబంధించి పలువురుతో విభేదాలు కలిగి ఉన్నాడు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఓ వ్యక్తి మరణించడంతో అతని సమాధి కార్యక్రమం చేసేందుకు గ్రామస్తులంతా బరియల్ గ్రౌండ్ చేరుకున్నారు. అక్కడ గ్రామ పెద్దగా వ్యవహరిస్తున్న కొమరాబత్తుని శ్రీనివాసరావు మృతుడికి మద్యం తాగే అలవాటు ఉందని ఒక బాటిల్ మూత తీసి సమాధిలో పెట్టాలని సరదాగా మాట్లాడాడు. మద్యం తాగి ఉన్న నాగేంద్రబాబు కలుగజేసుకొని మూత తీసి పెడితే ఎవడు తాగుతాడని ప్రశ్నించాడు. ఇలా సరదాగా జరిగిన సంభాషణ ను దృష్టిలో పెట్టుకొని గ్రామంలోనికి వచ్చిన నాగేంద్ర బాబు, శ్యాం కుమార్, శ్రీనివాసరావుల ఇంటి సమీపానికి ట్రాక్టర్ తో వచ్చి హల్చల్ చేశాడు. తాగి ట్రాక్టర్ ను మితిమీరిన వేగంతో తిప్పడంతో ఓ గ్రామస్థుడు గాయప డ్డాడు. గమనించిన నాగేంద్రబాబు బంధువులు ట్రాక్టర్ తాళాలు తీసుకొని నిలువరించారు. దీంతో కోపద్రిక్తుడైన నాగేంద్రబాబు తన వెంట తెచ్చుకున్న కత్తితో పక్కనే ఉన్న ప్రైవేట్ టీచర్ శ్యాం కుమార్ పై దాడి చేశాడు, కత్తి గాయంతో పడిపోయిన శ్యాం కుమార్ పై మరో వేటు వేసేందుకు కత్తిని ఎత్తగా గమనించిన నాగేంద్రబాబు తల్లి అడ్డుకొని అతనిని పక్కకి లాగివేసింది. దీంతో శ్యాం కుమార్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. క్షతగాత్రుడు శ్యాం కుమార్ ను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సత్యసాయిబాబా మందిరంలో ప్రతి పౌర్ణమికి నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని సత్యసాయి మందిరం కన్వీనర్ కిషోర్ అన్నారు. కర్లపాలెం సత్యసాయిబాబా మందిరంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పేరలి ఆయుర్వేద వైద్యశాల వైద్యులు సిద్దార్థ పాల్గొని 62 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా కన్వీనర్ కిషోర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ రమేష్,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం తరలివెళ్లిన జన సైనికులు




కర్లపాలెం, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఆవిర్భావ సభను విజయవంతం చేసేందుకు ఛలో పిఠాపురం చిత్రాడ గ్రామంకు తరలివెల్లుతున్నట్లు జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్లలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సెంటర్ లోని జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం బస్సులు, కార్లలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసికుమారి, చిలకల సురేంద్ర, మాడసాని బాలాజి పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్దారవీడులోని కుంటలో ఆ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో అట్ట హాసంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా డొక్కా సీతమ్మ సేవా స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా రు. ఎన్నడు జరగని జనసేన పండుగ గ్రామగ్రామాన జరుగుతుందని చిన్న పాల్ తెలిపారు. గెలిచి విజయోత్సవ సభ నిర్వహించుకుందామని చెప్పినట్లుగానే అధినేత చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాకం సందీప్, జడ్డ రాజు, ఎనిబెర జాని, కొదమల బాబు, వెంకటేశ్వర్లు, ఆవుల రాజు, వినయ్ కుమార్, శ్రీరామ్, పాపయ్య, సతీష్, నగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వాహన డ్రైవర్లకు యూనిఫామ్ అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీ పారిశుధ్య వాహన కార్మికులు, సూపర్వైజర్ కు కర్లపాలెం యాక్షన్ టవర్స్ నిర్వాహకులు హైదరాబాద్ వలి యూనిఫామ్ అందజేశారు.మా తల్లిదండ్రులు జ్ఞాపకార్థం పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. పరిశుద్య కార్మికులు, డ్రైవర్లకు యూనిఫామ్, మహిళలకు చీరెలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మైనారిటీ నాయకులు సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.